జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
ఆదివారం, 30, జూన్ 2024 — 3 పేజీలు

# మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ కన్నుమూత



నిజామబాద్ ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జూన్ 29 : ఉమ్మడి రాష్ట్ర మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ రాజకీయవేత్త ధర్మపురి శ్రీనివాస్(75) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కన్నుమూసినట్లు ఆయన కుమారుడు మాజీ మేయర్ సంజయ్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన డి శ్రీనివాస్ 1948 సెప్టెంబర్ 27న జన్మించారు. రాజకీయంలో 1989లో ఎమ్మెల్యేగా, 1999లో ఎమ్మెల్యేగా, 2004లో ఎమ్మెల్యేగా గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసి, ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు పిసిసి అధ్యక్షుడిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా కొనసాగి, కెసిఆర్ హయంలో రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. డి శ్రీనివాస్ అనారోగ్యానికి గురి కావడంతో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. డి శ్రీనివాస్ కు ఇద్దరు కుమారులు మాజీ నగర మేయర్ సంజయ్, ప్రస్తుత నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కొనసాగుతున్నారు. ఆయన అంత్యక్రియను నిజామబాద్ లోని నిర్వహించనున్నట్లు కొడుకు మాజీ మేయర్ సంజయ్ తెలిపారు. డిఎస్ పార్థివదేహానికి రాష్ట్ర ప్రముఖులు, నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.




3లో...

## మూడు రోజుల్లో ముగియనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీల
# పదవికాలం

బోధన్,జూన్ 29(ప్రజా జ్యోతి) : మరో మూడు రోజుల్లో ఎంపీటీసీ,జడ్పీటీసీ ల కాలం ముగియనుంది. నిజామాబాద్ జిల్లాలోనే అతి పెద్ద మండలమైన బోధన్ మండలంలో 17 మంది ఎంపీటీసీ లు 1 జడ్పీటీసీ తో పాటు 1 కో అప్షన్ మెంబర్ల పదవీకాలం జులై 3తో ముగుస్తుంది.తదుపరి ప్రభుత్వం ఆదేశాలు వచ్చే వరకు మండలస్థాయి అధికారుల పర్యవేక్షణలో గ్రామాలలో పరిపాలన కొనసాగనుంది. ఇదివరకే సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో మండల అధికారులను గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది. దీంతో మండల అధికారులకు మరింత భారం పడే అవకాశాలు కనబడుతున్నాయి. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మెజారిటీ ఎంపీటీసీలు గెలుపొందగా ఎంపీపీ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎంపీటీసీ అభ్యర్థి కి అవకాశం దక్కింది. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు జారీ చేసి ముఖ్యమంత్రిని చేసింది.

# సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి



**సిరికొండ, జూన్ 29 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని "అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లుగా" మండల కేంద్రంలో విద్యుత్ సబ్స్టేషన్ ఉన్నప్పటికి చుట్టుపక్కల గ్రామాలలో కరెంటు కోత లేకుండా ఉందని, కేవలం మండల కేంద్రంలోనే ఈ సమస్య ఎందుకు తలెత్తుతుందని సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ యువకులు స్థానిక సబ్స్టేషన్ ను శనివారం ముట్టడించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోరువంతుల జలంధర్ మాట్లాడుతూ..... సిరికొండ సబ్స్టేషన్ నుండి మైలారం, చిన్న వాల్గోట్ కొద్ది భాగం కొండూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుందని కొద్దిపాటి వర్షం లేదా గాలి వీచిన వెంటనే మండల కేంద్రంలో విద్యుత్తును ఆఫ్ చేస్తున్నారని, చుట్టు పక్కల గ్రామాలలో కరెంటు ఉండి మండల కేంద్రంలో కరెంటు లేకపోవడంతో చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ప్రభుత్వ కార్యాలయాలలో పనులు నిలిచిపోతున్నాయని, అసలు సమస్య ఎక్కడ ఉందని వారు స్థానిక ఏ ఈ ని ప్రశ్నించారు. స్థానిక ఏ ఈ నీ వివరణ కోరగా మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎంవిఏ నందు చిన్నపాటి టెక్నికల్ ఇష్యూ వలన విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరా గత 40 నుండి 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పురాతన విద్యుత్ లైన్లు కావడంతో ఒక్కొక్క ప్రదేశంలో సమస్యలను పునర్వ్యవస్థీకరిస్తున్నామని, త్వరలో విద్యుత్ సమస్యను అధిగమిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ యువకులు అందరి సహకారాలు అందించి విద్యుత్ సబ్స్టేషన్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి బాబురావు ముషీర్ వినోద్ సతీష్ దువ్వూరి భాస్కర్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయాలి

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 29 :**




భారతదేశంలో సుమారు 14 కోట్లకు పైగా వ్యవసాయ కార్మికులు ఉన్నారని, 60 శాతం వ్యవసాయంపైనే ఆధారపడి రైతులు ఉన్నారని వారి కొరకు వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రెంజల్ మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి, తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు ముందు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయాలని, కనీస వేతనం 600 పెంచాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు ఐడీ కార్డులు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇస్తున్నటువంటి 12000 జీవన భృతి వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు పార్వతి రాజేశ్వర్, నడిపి నాగన్న, నజీర్, సాయిలు, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

# మాక్లూర్ సొసైటీలో ప్రత్యేక మహాజన సభ




## రైతు బంధు 5 ఎకరాల అమలుకై తీర్మానం
## సొసైటీ అక్రమాలపై రైతుల ఆగ్రహం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 29**

మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో శనివారం చైర్మెన్ అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక మహాజన సభ (రైతు బంధు అమలుపై సలహాలు, సూచనలకై)ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మెన్ దాదాన్నగారి విఠల్ రావు హాజరయ్యారు.సొసైటీ పాలకవర్గం ఈ సందర్భంగా రైతుల యొక్క సూచనలు కోరగా 70 శాతం రైతులు 5 ఎకరాల లోపు మాత్రమే రైతు బంధు ఇవ్వాలని తెలపగా మరో 30 శాతం మంది రైతులు 10 ఎకరాల వరకు ఇవ్వాలని కోరారు.దీనిపై సొసైటీ పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది.అలాగే సొసైటీలో జరిగిన అక్రమాలపై రైతులు మరోసారి కన్నెర్ర చేశారు.అవినీతి పరులను వదలకుండా అవినీతిగ తిన్న సొమ్మును కక్కిచేంత వరకు ఊరుకోమని రైతులు ఈ సందర్భంగా హెచ్చరించారు.జడ్పి చైర్మెన్ విఠల్ రావు మాట్లాడుతూ సొసైటీ అంటే మన రైతులది రైతుల యొక్క సొమ్ము తిన్న ఏ నాయకుడు బాగుపడాడు అని అన్నారు.అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.అక్రమంగా తిన్న డబ్బులను కట్టేయాలని జడ్పి చైర్మెన్ పేర్కొన్నారు.సొసైటీ పాలకవర్గం జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు కీ సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్,దేగ పోశెట్టి,గంగాధర్ గౌడ్,రమణారావు,దయాకర్ రావు,భాస్కర్ రావు,ప్రత్యేక అధికారి అప్పారావు,సత్యనారాయణ,రైతులు,డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారుల నిర్మాణం కోసం ఇసుక అప్పగించిన తాహసిల్దార్

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 29 :**



సీజ్ చేసిన ఇసుకను జాతీయ రహదారుల నిర్మాణం కోసం అప్పగించినట్లు తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని బోర్గం శివారులో భారీ ఎత్తున అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ఇటీవల దాడులు చేసి ఇసుకను తాహసిల్దార్ సీజ్ చేశారు. సుమారు 1000 ట్రాక్టర్ పైగా ఉన్న ఇసుకను ప్రభుత్వం చేపడుతున్నటువంటి జాతీయ రహదారుల నిర్మాణం కోసం, వాల్టా చట్టం ప్రకారం, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అప్పగించినట్లు తాహసిల్దార్ తెలిపారు.

# ఉద్యోగరీత పదవి విరమణ సహజమే

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 29 :**



ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందడం సర్వసాధారణమైన అని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయ రెడ్డిలు అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణ బాధ్యతలను స్వీకరించిన ఆమె జూన్ నెలతో పదవి విరమణ పొందడంతో ఆమెకు భర్తతో కల్పి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతలు నిర్వర్తించి, పదవి విరమణ పొందడం సర్వసాధారం అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రభాకర్, సాయన్న, రాజేశ్వర్, లక్ష్మీదేవమ్మ, శ్రీధర్, కృష్ణ, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# మండల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు

**రుద్రూర్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలల్లో నెలకొన్న సమస్యలను సభా దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు గ్రామాలల్లో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం ఎంఈవో శాంతకుమారి పదవి విరమణసందర్భంగా ఎంఈవో శాంతకుమారి తో పాటు నాయకులను, అధికారులను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి నారోజి గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, ఎంపీడీవో సురేష్ బాబు, కో-అప్షన్ మెంబర్ మస్తాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలి






**బోధన్,జూన్ 29(ప్రజా జ్యోతి) :**
బోధన్ మున్సిపల్ కార్మికుల పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు నాయకులు మల్లేష్ మాట్లాడుతూ కార్మికులకు పిఆర్సి బకాయిలను ఏరియర్స్ ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే మే డే పనులను కూడా అమలు చేయలేదని అన్నారు. కార్మికులకు ప్రతి నెల బకాయిలు లేకుండా ఇవ్వాలన్నారు.పారిశుద్ధ కార్మికులకు పనిముట్లు ఇవ్వకపోవడంతో వారి సొంత డబ్బులతో కార్మికులు చీపురులను కొనుగోలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిషత్ మోహన్ మున్సిపల్ కార్మిక నాయకులు గంగామని పోశెట్టి, అబ్బయ్య, భూమయ్య సాయిలు,రాజు, సాయవ్వ,పోశవ్వ,లక్ష్మి, రాజు, శంకర్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తుకారాం రాథోడ్

**బోధన్,జూన్ 29 (ప్రజా జ్యోతి) :**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తుకారాం రాథోడ్ సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని విజయ సాయి పాఠశాలలో డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు జాగ్రత్తలు వివరించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి తెలిపారు. పరిసర ప్రాంతాలలో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారిణి విద్య,జావీద్ హబీబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్,చక్రవర్తి,ఆరోగ్య సిబ్బంది నిర్మల పాల్గొన్నారు.



# పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 29 :**
మండలంలోని ఆయ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల జరుగుతున్న పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. మండలంలోని కూనేపల్లి, దూపల్లి, రెంజల్, వీరన్నగుట్ట, నీలా, అంబేద్కర్ నగర్, మౌలాలి తాండ, తాడిబిలోలీ, బోర్గం, గ్రామాలలో జరుగుతున్నటువంటి పాఠశాల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించారు. పనుల నిర్మాణంలో నాసిరకం చేపట్టినట్లయితే, నిధులు నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



# మూడు రోజుల్లో ముగియనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవీకాలం

**మొదటి పేజీ తరువాయి**
గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మెజారిటీ ఎంపీటీసీలు గెలుపొందగా ఎంపీపీ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎంపీటీసీ అభ్యర్థి కి అవకాశం దక్కింది. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసి ముఖ్యమంత్రిని చేసింది.బోధన్ నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ఎమ్మెల్యే గా మాజీ మంత్రి వర్యులు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గెలుపొందారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో అని ఆశావాహుల్లో అలజడి మొదలైంది.ఏది ఏమైనప్పటికీ ఈసారి బోధన్ మండల ప్రజా పరిషత్(ఎంపీపీ)స్థానాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆశావాహులు ఎదురు చూస్తున్నారు.



# సీఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**భీంగల్, జూన్ 29 ప్రజాజ్యోతి**




భీంగల్ సీఐ గా బాధ్యతలు తీసుకున్న నవీన్ కుమార్ ను శనివారం భీంగల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలిశారు. బాధ్యతలు తీసుకున్న సీఐ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. సీఐ ని కలిసిన వారిలో బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, శ్రీరామ్ రవి, భాస్కర్, విక్రమ్, భోజ రాకేష్ తదితరులు ఉన్నారు. పిప్రి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగేల జనార్ధన్, వెన్నెల సందీప్, గొల్ల లింబన్న సీఐ ని కలిసిన వారిలో ఉన్నారు.

# పలు కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**భీమ్ గల్ జూన్ 29 ప్రజాజ్యోతి**





ఇటీవల మరణించిన పలు కుటుంబాల సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని మెండోరా కు చెందిన కంఠం బాలకృష్ణ, కంఠం భూపతి తో పాటు భీంగల్ పట్టణంలోని శేవ్వ స్వప్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన వెంట భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, బాల్కొండ, మెండోరా మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ముత్యం రెడ్డి, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు అనంత్ రావు, గోపాల్ నాయక్, వాక మహేష్, పల్లె శేఖర్, నల్లూరి శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, సతీష్, రాజేష్, గంగాధర్, కిషన్, రాజేశ్వర్, శివ, సాగర్, రవి, మల్లేష్, ప్రవీణ్, మాలవత్ రవి, లింబాద్రి తదితరులు ఉన్నారు.

# మోడల్ పాఠశాలలో మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**రుద్రూర్, జూన్ 29 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామ శివారులో గల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మిగిలి పోయిన సీట్లకు తక్షణ ప్రవేశ అవకాశం తేది 02/07/2027 ఉదయం 10.30 నుండి నిర్వహించబడునని, ఆసక్తి గల విద్యార్థులు సంప్రదించగలరని ప్రిన్సిపాల్ నరేంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో - 06, 10వ తరగతి లో - 10, ఇంటర్మీడియట్ -సిఈసి -15, ఎంపీసీ - 04, బీపీసీ - 03, ఉన్నాయని పేర్కొన్నారు.